తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
15 ఫిబ్రవరి 2026



# అత్తాపూర్‌లో పట్టపగలే న్యాయవాది హత్య

- కుటుంబ విభేదాల కోణంలో దర్యాప్తు
- సులేమాన్‌నగర్‌లో ఆఫీసులోనే కత్తిపోట్లు.. మృతుడు మహమ్మద్ ఖదీర్
- సొంత బామ్మర్దులపై అనుమానం.. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గాలింపు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్‌లో మరో దారుణ హత్య జరిగింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్‌నగర్‌లో శనివారం మధ్యాహ్నం ఓ న్యాయవాది కత్తిపోట్లకు గురై మృతి చెందాడు. ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సులేమాన్‌నగర్ చింతల్ మెట్ ప్రాంతంలో నివసిస్తూ అదే ప్రాంతంలో కార్యాలయం నిర్వహిస్తున్న న్యాయవాది మహమ్మద్ ఖదీర్ శనివారం మధ్యాహ్నం తన ఆఫీసులో వివిధ కేసులకు సంబంధించిన పనుల్లో నిమగ్నమై ఉన్నాడు. ఈ సమయంలో ఇద్దరు గుర్తుతెలియని దుండగులు కార్యాలయంలోకి చొరబడి కత్తులతో దాడి చేశారు. కడుపు, ఛాతీ భాగాల్లో పలుమార్లు పొడవడంతో ఖదీర్ తీవ్ర రక్తస్రావానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. దాడి అనంతరం నిందితులు ఘటన స్థలం నుంచి పరారయ్యారు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ప్రాథమిక దర్యాప్తులో కుటుంబ విభేదాల కోణంలో ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా సొంత బామ్మర్దులపై అనుమానం వ్యక్తమవుతోంది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. రాజేంద్రనగర్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతుందని, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఈ హత్యతో ప్రాంతంలో భయాందోళన నెలకొంది.



ఆర్టిస్ట్ అశోక్ అద్భుత కళా సృష్టి

# రావి పత్రంపై.. పరమేశ్వరుడి చిత్రం!!

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14( జనం సాక్షి):**
కళా చరిత్ర అనేది దృశ్యకళ పెయింటింగ్ రూపకల్పన వాటి సాంస్కృతిక సామాజిక కాలక్రమనసార సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవడమే విద్యా అధ్యయనం. ఇందులో శైలుల అభివృద్ధిని విశ్లేషించడం సృష్టికర్తల గుర్తించడం పురాతన కాలం నుండి తినేటివరకు మానవ చరిత్ర అనుభవాన్ని కళా ఎలా ప్రతిభందిస్తుందో వివరించడం ఇందులో ఉంటాయి. కళా చరిత్రను అధ్యయనం చేయడం ఒక ప్రాముఖ్యత ఇందుకు ఉదాహరణంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ సున్నపు అశోక్ చిత్రకారుడిగా సూక్ష్మ చిత్ర కళాకారుడిగా మంచి నేర్పరి చెప్పవచ్చు. తాజాగా నేడు మహాశివరాత్రి నేపథ్యంలో ఆధ్యాత్మిక శివపూజ కార్యక్రమాల్లో భాగంగా ఆ పరమ శివుడి రూపాన్ని “రావి పత్రం”పై మలిచి ఆ మహాదేవుడి పట్ల కళా భక్తిని చాటుకున్నాడు. ఈ సందర్భంగా అశోక్ రూపొందించిన పత్రంపై శివయ్య చిత్రం ఎంతగానో ఆకట్టుకుంటుంది.. భళా అశోక్‌నీ కళఅంటూ పలువురు స్థానికులు అభినందించారు.



## చిన్న అనంతగిరి శివాలయంలో ఘనంగా మహాశివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) :** చిన్న అనంతగిరి శ్రీ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం నుండి 16 వరకు చిన్న అనంతగిరి శివాలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. ఈ ఉత్సవం 14 ఫిబ్రవరి ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గణపతి, ఆంజనేయస్వామి, పరమ శివునికి అభిషేకం, ఉమామహేశ్వరి అమ్మవారి అభిషే కం, కుంకుమార్చన, గణపతి హోమం, నవగ్రహ విశేష పూజలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. కార్యక్రమాన్ని శ్రీ ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మొంద్ర నర్సింహా ప్రారంభించా రు. గణపతి హోమం అనంతరం పూర్ణాహుతి, ప్రసాద విరసం కార్యక్రమం జరిగింది. తరువాత గీతా పారాయణం, భజన కార్యక్రమాలు ఘనంగా సాగాయి. ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్, కార్యదర్శులు కొండమీది హరినాథ్, రావుల గండయ్య ముఖ్య సలహాదారులు: నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మొంద్ర కొమురయ్య, మ్యాదం రామేశ్వర్‌రావు, మ్యాదం మధుసూదన్, ఎస్. జయానంద్ రెడ్డి, సాబాద స్వప్న విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 13వ వార్డులో... అభివృద్ధి బాటలు

- వార్డు ప్రజలతో కలిసి.. గెలుపు సంబరాలు
- 13వ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా
- 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ సురేష్ నాయక్

**తాండూరు ఫిబ్రవరి 14(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం వెలువడిన ఫలితాల్లో 13వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సురేష్ నాయక్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో కలిసి గెలుపు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సురేష్ నాయక్ మాట్లాడుతూ తనను ఆదరించి ఆశీర్వదించిన వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. తన విజయానికి కారణమైన మామ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, సీనియర్ నాయకులు వరాల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మరియు 13వ వార్డు ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని తెలిపారు. వార్డు అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్మ విఠల్ నాయక్, సీనియర్ నాయకులు వరాల శ్రీనివాస్, నూతన కౌన్సిలర్ సురేష్ నాయక్ సతీమణి ప్రశాంతి ,నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## నీలకంఠ స్వామి సన్నిధిలో స్వామి పల్లకి సేవ



జిల్లేడు చౌదరిగూడా (జనంసాక్షి): మండల కేంద్రం నిలకంఠ స్వామి సన్నిధిలో స్వాములు భజన కీర్తనలు చేసి స్వామిని కొలిచారు గురు స్వామి బుచ్చయ్య ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి అభిషేకాలు నిర్వహించారు అంగరంగ వైభవంగా శివ స్వాములు స్వామి వారి పల్లకి సేవ అభిషేకాలు అన్న ప్రసాదం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊసన్నప్ప, అంజయ్య, మున్నూరు చెన్నయ్య, గుర్రం యాదయ్య,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మణికొండలో కమ్యూనిటీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి): మణికొండ డివిజన్‌లోని అంబియన్స్ కోర్ట్ యార్డ్ గేటెడ్ కమ్యూనిటీ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు స్థానిక మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మణికొండ నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు ఊరట



మర్పల్లి ఫిబ్రవరి 14 (జనంసాక్షి): మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో రైల్వే గేటును రెండు రోజుల పాటు పూర్తిగా మూసివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా అత్యవసర పనులతో ప్రయాణించే వారు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రత్యామ్నాయ మార్గాల కోసం చుట్టుపక్కల గ్రామాల మీదుగా తిరగాల్సి రావడంతో సమయం, ఇంధనం వృథా అయింది. స్థానిక వ్యాపారులకూ రాకపోకలు తగ్గడంతో వ్యాపారం ప్రభావితమైంది.అయితే ద్విచక్ర వాహనదారులకు కొంత ఊరట లభించింది. రైల్వే ట్రాక్ కింద ఉన్న మార్గంలో ఉన్న అడ్డంకు లు తొలగడంతో బైక్‌లు, స్కూటర్లు పరిమితంగా వెళ్లేందుకు అవకాశం లభించింది. శనివారం సాయంత్రం రైల్వే ట్రాక్ కింది నుండి ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగాయి.దీంతో అత్యవసరంగా వెళ్లాల్సిన వారు ట్రాక్ కిందగా ప్రయాణిస్తూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.రెండు రోజులపాటు కొనసాగనున్న ఈ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని అధికారులు సూచించారు.

# భూకైలాస్‌లో.... మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

- 17వ తేదీ వరకు ఉత్సవాల నిర్వహణ
- పలు దేవతామూర్తుల ప్రతిష్టాపనలతో ప్రసిద్ధి... దేవతల దర్శన భాగ్యం
- భారీ ఏర్పాట్లు చేస్తున్న వ్యవస్థాపకుడు వాసు నాయక్ పవార్



తాండూరు ఫిబ్రవరి 14(జనంసాక్షి): తాండూరు మండలం అంతారం తాండాలోని భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానం .ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే భూ లోక కైలాసంగా ప్రసిద్ధి చెందింది. అంతారం తాండాలో అత్యద్భుతంగా వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానం మహాశివరాత్రి లో భాగంగా ప్రసిద్ధి శైవ క్షేత్రం శ్రీ భూకైలాస్ ద్వాదశ లింగాల దేవస్థానంలో 14-2-26 రోజున గంగా సేకరణ, గజారోహణ, స్వస్తి పుణ్యావాచనం, రక్షాబంధన్, యాగశాల ప్రవేశం, మండపారాధన, అగ్నిప్రజలనం, శ్రీ గణపతి హోమం లక్ష్మీ హోమము జరుగును తదుపరి తీర్థ ప్రసాదములు అందజేశారు. 15--2--26 మహా శివరాత్రి రోజు ఆలయ వ్యవస్థాపకులచే నీళ్లల్లో స్వరంగా మార్గము లతో 12 జ్యోతిర్లింగములకు మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం. అనంతరం మండపారాధన, రుద్ర, నవగ్రహ, హోమములు నిర్వహిస్తారు.సంధ్య కాలమున...శ్రీ లలిత సహస్ర నామావళి పారాయణం, లలిత హోమము . భజన కార్యక్రమము, ప్రవచనాలు, నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున రాత్రి 11.00 గంటలకు అగ్నిగుండ ప్రవేశం ఉంటుంది.. లింగోద్భవ కాలంలో మహా శివునికి రుద్రాభిషేకము. శివ స్వాములకు మాల విసర్జన చేపట్టనున్నట్లు వెల్లడించారు. 16-2-26: న ఉదయం పల్లకి సేవ , శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవపేతముగా కార్యక్రమ ము జరుగుతాయి. ఈ కార్యక్రమాలు మొత్తము శైవ ఆగమ ప్రకారముగా జరుగుతాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఉప్పల్ యూ టర్న్‌లో ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు



ఉప్పల్ ఫిబ్రవరి 14 (జనంసాక్షి): ఉప్పల్ ప్రాంతంలోని ఫ్లైఓవర్ సమీపంలో ఓ ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సు యూ టర్న్ తీసే సమయం లో మట్టిలో దిగబడ దంతో ట్రాఫి క్ జాం ఏర్పడింది. ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి వరంగల్ వైపు వెళ్లే మార్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రైవర్ యూ టర్న్ తీసే ప్రయత్నంలో బస్సు వెనుక చక్రాలు మట్టిలో ఇరుక్కుపోయాయి. దాదాపు మూడు గంటలపాటు రాకపోకలకు అంతరాయం కలగడంతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా రెండో వార్షికోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 (జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని బొంగులూరు లో ఉన్న ద మాస్టర్ మైండ్స్ స్కూల్లో రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆదిబట్ల మున్సిపల్ మాజీ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. బొంగులూరు బ్రాంచ్ విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని కృషి పట్టుదలతో మంచి స్థాయికి వెళ్లాలని కొనియాడారు. ఈ సంద ర్భంగా మాస్టర్ మైండ్స్ స్కూల్ చైర్మన్ డాక్టర్ రాజు సంఘాని, డైరెక్టర్స్ శ్రీధర్ చౌదరి , అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, డైరెక్టర్ లావణ్య చౌదరి అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, మాస్టర్ మైండ్ స్కూల్, బొంగులూరు బ్రాంచ్ ప్రిన్సిపల్ విజయ రెడ్డి,పాల్గొన్నారు



## కొమ్ము సాయి కిషోర్ కు నవీన్ రెడ్డి నివాళి



యాచారం, ఫిబ్రవరి 14 (జనంసాక్షి): యాచారం మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము సాయి కిషోర్ మరణించిన విషయం తెలుసుకున్న ఎన్ఎన్ఆర్ యువసేన చైర్మన్ నవీన్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ రాజు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో దుకాణానికి నిప్పంటించిన వ్యక్తి అరెస్ట్



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి): అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణంలో చొరబడి దాడికి ప్రయత్నించి, అనంతరం దుకాణా నికి నిప్పంటించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమా ండ్‌కు పంపించారు. ఇన్స్పెక్టర్ వివరాల ప్రకారం, యూసుఫ్ నగర్‌కు చెందిన సయ్యద్ ఫుర్కాన్ (23) అక్బర్ హిల్స్, అత్తాపూర్ ప్రాంతంలో "ఎస్ఎస్ ట్రేడర్స్" పేరుతో సెకండ్ హ్యాండ్ ఏసీ దుకాణాన్ని గత ఐదేళ్లుగా నిర్వహిస్తున్నాడు. 12 న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ఎం.ఏ. సహ్మాన్ అలియాస్ మహ్మద్ సల్మాన్ అలియాస్ షూటర్ సల్మాన్ (24), నివాసం హకీం హిల్స్, సులేమాన్ నగర్, అత్తాపూర్, దుకాణంలో అక్రమంగా ప్రవేశించి కర్రతో ఫిర్యాదుదారుడిపై దాడి చేయడానికి ప్రయ త్నించాడు. దీంతో బాధితుడు దుకాణాన్ని మూసివేశాడు. అనంతరం బయట పార్క్ చేసి ఉన్న బ్లాక్ కలర్ స్కార్పియో కారు, ఇది ఫిర్యాదు దారుడి స్నేహితుడు మహ్మద్ పర్వేజ్‌కు చెందినది, దాని గాజును కర్రతో పగులగొట్టి, దుకాణానికి నిప్పంటించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై క్రైమ్ నెం. 198/2026గా కేసు నమోదు చేసి, సంబంధిత బీఎన్ఎస్ సెక్షన్ల కింద దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేసి శనివారం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, జ్యుడీషియల్ రిమాం డ్‌కు పంపినట్లు పోలీసులు వెల్లడించారు. రౌడీ షీటర్లు ఎవరైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ సూచించారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- **జీవో నెంబర్ 25 ని సవరించాలి**
- **వోడ్నాల రాజశేఖర్, తెల్కపల్లి పెంటయ్య**




**హయత్ నగర్, (జనంసాక్షి):** ఎల్బీనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశీ రావు, పూజరి రమేశల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక వర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తపస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 25 ని సవరించాలని ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో మూతపడకుండా చూడాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టతకు కృషి చేయాలని అన్నారు. విద్యారంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు, పి ఆర్ సి, డి ఏ లను మంజూరు కోసం త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలియజేశారు. తపస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి కానుగంటి హనుమంత రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సమాజం ఆలోచించే రోజులు రావాలని, ప్రభుత్వం ప్రకటించే నూతన ఆరోగ్య పథకం ఉపాధ్యాయ, ఉద్యోగులకు పూర్తిగా ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులుగా మోర లక్ష్మణ్, జిల్లా మహిళ కన్వీనర్ వనం సుమరంజిత, కోశాధికారి దూత కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులను, జిల్లా కార్యదర్శులను, జిల్లా కార్యవర్గ సభ్యులను ప్రకటించి, వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు శ్రీహరి కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, విద్యావతి, యుగంధర్ రెడ్డి, రాజి రెడ్డి, మహేష్ కుమార్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తపస్ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన గ్రంథాలయాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి

- **విద్యార్థులలో పఠానాసక్తి ని కలిగించాలి**
- **ఆచార్య లక్ష్మణరావు**




**హయత్ నగర్, (జనంసాక్షి):** తెలంగాణ గ్రంథాలయ సంఘం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళలు), నల్లగొండ సంయుక్త ఆధ్వర్యం లో "తెలంగాణ గ్రామ గ్రామాన గ్రంథాలయాలు" రచయితలు, మేధావులు, సాహిత్యకారులు అనే అంశంపై సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు, గౌరవ అతిథులు డాక్టర్ గోనా రెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డా. రవికుమార్ చేగోని, గాద వినోద్ రెడ్డి, డాక్టర్ రాజారాం సుంకరి లు హాజరైనారు. ఈ సందర్భంగా ఆచార్య లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు నెలకొల్పాలని, గ్రామాల్లో వసూలు చేస్తున్న గ్రంథాలయ పన్నును విధిగా గ్రంథాలయానికి కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. స్వచ్ఛందంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే తగిన సహాయ సహకారాలను తెలంగాణ గ్రంథాలయ సంఘం తరపున అందిస్తామని వారు తెలియజేశారు. పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ, విద్యార్థులకు పుస్తక పఠనాన్ని పెంపొందించాలని వారు కోరారు. గౌరవ అతిథులు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ సహాయ సహకారాలు కావాలని, ప్రభుత్వాల నుంచి సహకారం అందిస్తేనే గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడతాయని, కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ తరపున గ్రంథాలయాలకు సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఉన్నతుల సహకారంతో స్వచ్ఛంద గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, వీధి వీధినా, కమ్యూనిటీ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, గ్రంథాలయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని వారు కోరారు. గ్రంథాలయాలు నాలుగు కాలాలపాటు మనగలగాల ంటే పాఠశాలల్లో, పౌర గ్రంథాలయాల్లో పాలకుల నియామకం చేపట్టాలని వారు తెలిపారు. తెలంగాణ ప్రాంతం చైతన్యవంతమైనదని, ఈ ప్రాంతంలో గ్రంథాలయాలు స్వాతంత్ర్యానికి ముందు ఏర్పాటు చేయబడ్డాయని, అలాంటి గ్రంథాలయాల ఏర్పాటు సంస్కృతి ఇప్పుడు పునర్వికాసం చెందాలని కోరారు. తెలంగాణలో గ్రంథాలయ ఉద్యమం బలోపేతం అవుతున్నదని, దానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, ఈ కార్యక్రమంలో కవి మూనాస వెంకట్, విపంచి ఫౌండేషన్ ఛైర్మెన్ అనుముల శ్రీనివాస్, గడ్డం సత్యనారాయణ, నాగభూషణం, సుధారాణి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మే రెడ్డి యాదగిరి రెడ్డి, ఎలికట్ట శంకర్, డాక్టర్ హస్సేనా, అంబటి వెంకన్న, కస్తూరి ప్రభాకర్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వట్టికూటి వెంకటేశ్వర్లు, పగడాల నరేందర్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ లక్పతి, మోత్కూరు శ్రీనివాస్, పడిశాల నాగరాజు, బుచ్చిరాములు, రాజగౌడ్, పల్లె సతీష్, డా.బేబీ కుంజ, భావన ఋషి, రచయితలు, కవులు, కళాకారులు, గ్రంథ పాలకులు, గ్రంథాలయ శాస్త్ర విద్యార్థులు, పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి పీఠము వెంకటగిరి ఆశ్రమంలో మహా శివరాత్రి మహోత్సవం



**మర్పల్లి ఫిబ్రవరి 14 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి పీఠము వెంకటగిరి ఆశ్రమంలో మహా శివరాత్రి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు స్వామీజీ అష్ట తీర్థ స్వామి తెలిపారు. శనివారం ఉదయం 6-30 ని.లకు స్వామి వారికీ రుద్రాభిషేకము, 9-30 ని.లకు సుదర్శన హోమం, 1-00 గం.లకు పూర్ణాహుతి, అనంతరం అన్నదాన కార్యక్రమనా నిర్వహించారు.. ఆదివారం ఉ॥ 5-30 ని.లకు రుద్రాభిషేకము, 8-30 ని.లకు రుద్రాభిషేకం మరియు రుద్రహోమం,11-00 గం.లకు రుద్రాభిషేకం, రుద్రహోమ పూర్ణాహుతి, సా॥ 5-00 గం.లకు రుద్రాభిషేకం, ఉపవాస దీక్ష భక్తులకు పండ్ల ప్రసాద వితరణ, రాత్రి 12-00 గం.లకు లింగోద్భవ రుద్రాభిషేకం, సోమవారం ఉదయం రుద్రాభిషేకం 7-30 ని.లకు ఉపవాస భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అండగా ఉంటా

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**నిజాంపేట్ ఫిబ్రవరి 14 (జనంసాక్షి):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ నివాసి బి ఆనంద్ ఎముకమజ్జ మార్పిడి చికిత్స పొందడం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవడం సీఎం సహాయని నుంచి మంజూరైన రూ. 3.25 లక్షల ఎల్‌ఓసి చెక్కును శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురు చూసేవారు ఎల్‌ఓసి విధానాన్ని దరఖాస్తు చేసుకొని చికిత్స పొం దాలన్నారు. ..ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సతీష్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, శెనిగల ప్రమీల యాదవ్, పార్టీ నాయకులు సాంబశివ రెడ్డి,, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

## నెక్నాంపూర్ పెద్ద చెరువు పనుల్లో రాజకీయ జోక్యం ఆరోపణలు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు పను ల్లో రాజకీయ జోక్యం అవసరం లేదని మణికొండ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శనివారం పత్రికా ప్రకటన ద్వారా నెక్నాంపూర్ పెద్ద చెరువు కలుషిత నీటిని శుద్ధి చేసి ఇబ్రహీంబాగ్ చెరువుకు తరలించాలంటూ స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ఇతర నాయకులు పలుమార్లు అధికారులను కోరారని, ఈ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్ 2 పథకం కింద రూ.2.35 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పనులు ప్రారంభించే సమయంలో డివిజనల్ అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులు, చెరువుల పరిరక్షణ హైడ్రా అధికారులు, కాంట్రాక్టర్ పర్యవేక్షణలో పనులు సాగడం సమంజసమని పేర్కొన్నారు. అయితే, పనుల పర్యవేక్షణలో అసంబంధిత రాజకీయ నాయకులు పాల్గొనడం అనుచితమని, ముఖ్యంగా మాజీ మణికొండ మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే పాల్గొనడం వెనుక కారణాలు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. అధికారులు రాజకీయ పక్షపాతం లేకుండా సమన్యాయం పాటించాలని, కొందరు అధికారులు రాజకీయ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అలాంటి పరిస్థితి కొనసాగితే ప్రజల మద్దతుతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులకు వత్తాసు పలికే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, బండమీది మల్లేశ్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, సుమన్, దేవి ప్రియ పాల్గొన్నారు.

## శివరాత్రి ఉపవాసాల సందర్బంగా మండలంలో పండ్ల దుకాణం వద్ద సందడి



**మర్పల్లి (జనంసాక్షి)** మహా శివరాత్రి పురస్కరించుకొని మర్పల్లి మండల కేంద్రంలో ప్రత్యేకంగా పండ్ల కొట్టులు వెలిశాయి. శివరాత్రి రోజున ఉపవాస దీక్షలో ఉండే భక్తులు సాయంత్రం పండ్లతో ఉపవాసాన్ని విరమించే ఆనవాయితీ నేపథ్యంలో పండ్లకు భారీగా డిమాండ్ ఏర్ప డింది. మండల కేంద్రం లోని ప్రధాన రహదారులు, సమీపంలో తాత్కాలిక స్టాల్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల పండ్లను విక్రయిస్తున్నారు. ఆపిల్, ద్రాక్ష, అరటి, పుచ్చకాయ, ముసంబి పండ్లు విస్తృతంగా అందుబాటులో ఉంచారు. భక్తులు ముందుగానే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడంతో మార్కెట్‌లో రద్దీ పెరిగింది. శివరాత్రి సందర్భంగా ఉపవాసం ముగించేందుకు పండ్లను ఎక్కువగా వినియోగించే సంప్రదాయం ఉండటంతో గిరాకీ మరింత అవకాశం ఉందని స్టాల్స్ నిర్వాహకులు తెలిపారు. భక్తుల అవసరాలను దృష్టి లో ఉంచుకుని సరిపడా నిల్వలు ఉంచినట్లు వారు పేర్కొన్నారు. మొత్తంగా శివ రాత్రి పర్వదినం నేపథ్యంలో మండల కేంద్రంలో పండ్ల వ్యాపారం ఊపందుకుంది.

## వీరన్న గుట్ట నీటి సమస్యకు పరిష్కారం చూపిన కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 14 (జనంసాక్షి):** లెక్చరర్స్ కాలనీ డివిజన్, హయత్ నగర్ వీరన్న గుట్ట (శిరిడి సాయి నగర్ కాలనీ) లోని బస్తి దవాఖానలో పవర్ బోర్ పాడై జలమండలి, జిహెచ్ ఎంసి మధ్య సమన్వయ లోపంతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు సమస్య తెలియజేయగానే మాజీ స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్వయంగా 7000 వేల రూపాయలు ఇచ్చి బోర్ రిపేర్ చేయించి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరన్న గుట్ట ప్రాంతం లో దాదాపు 8 బోర్లు ఉండగా కాలనీవాసులే తమ డబ్బులతో ప్రతి నిత్యం పవర్ బోర్ల సమస్య వచ్చిన ప్రతిసారి రిపేర్ చేయించుకుంటున్నామని తెలియజేశారు. రెండు సంవత్సరాల క్రితం జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో బోర్లు పాడై ప్రజలు వేసవికాలంలో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని జిహెచ్ఎంసి, జలమండలి అధికారులకు సమన్వయం చేసుకొని నిధులు మంజూరు చేసి పాడైన 5 బోర్లను కొత్త బోర్లు అమర్చి నీళ్ల సమస్య లేకుండా చేయడం జరిగిందని గుర్తు చేశారు. పదవి ఉన్నా లేకున్నా అనునిత్యం డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన ముందు ఉంటానని, నా కార్పొరేటర్ పదవి కాలంలో గత నెల రోజుల క్రితం సాంక్షన్ అయిన 10.00 కోట్ల రూపాయల పని 6 నెలల కాలం పాటు కొనసాగుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ నరసింహ యాదవ్, కార్యదర్శి కోటయ్య ముదిరాజ్, రవి, రమేష్ చారి, కడారి వెంకటేష్, యుగేంద్ర చారి, వెంకన్న, పరశు రాములు,చిన్న యాదవ్, ధనమ్మ, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## కెటిఆర్, హరీష్ రావులను మర్యాదపూర్వకంగా కలసిన పాండాల శివకుమార్ గౌడ్



**కాప్రా, ఫిబ్రవరి 14 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్రవులను శనివారం వారి నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండాల శివకుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఈనెల 22వ తేదిన చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీలోని తన నూతన గృహ ప్రవేశానికి హజరు కావాలని అహ్వాన పత్రికను అందజేశారు. సానుకులంగా స్పందించిన కెటిఆర్, హరీష్ రావు లు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమురి మహేష్ గౌడ్, బుచ్చన్న, శ్రీకాంత్ రెడ్డి , గూడురిమహేష్ గౌడ్, పవన్ పాల్గొన్నారు.

## కనక మోజు పరంధామయ చారి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు.. సతీష్ బాబు



**కాప్రా, ఫిబ్రవరి 14 (జనంసాక్షి) :** కనక మోజు పరంధామయ చారి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నిర్మల సతీష్ బాబు అన్నారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత ఉప్పల్ నియోజక వర్గం డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో జమ్మిగడ్డ భరత్ నగర్ కాలనీ కి చెందిన కనక మోజు పరంధామయ చారి పార్థివ దేహానికి తెలుగు దేశం పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గడ్డమిధి రాములు యాదవ్, టియన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్ ,సీనియర్ నేతలు గొట్టిపాటి వెంకటేశ్వరావు, నాగరాజు, బిజెఆర్ కాలనీ మాజీ అధ్యక్షుడు ఎస్ ఏ రహీమ్, సందీప్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి నామస్మరణతో మారుమోగిన పోలేపల్లి

- కన్నుల పండుగగా రథోత్సవం
- డప్పు చప్పుళ్ళు ,శివసత్తుల పూనకాలు
- సందడిగా మారిన మిఠాయి దుకాణాలు



**బొంరాస్ పేట, దుద్యాల (జనంసాక్షి):** పోలేపల్లి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రెండవ రోజు అమ్మవారి రథోత్సవం (తెరులాగుట) కన్నుల పండుగగా జరిగింది.పూలతో అందంగా అలంకరణ చేసిన తేరుపై అమ్మవారిని ప్రతిష్టించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.అమ్మవారు రథంపై ఊరేగుతుండగా శివసత్తుల పూనకాలు డప్పు వాయి ద్యాల మధ్య కొనసాగాయి.రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి వేల సంఖ్య లో ప్రజలు తరలివచ్చారు.రెండవ రోజు అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తుల రద్దీ కొనసాగింది. జాతర కు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీసులు బారి కేట్లు ఏర్పాటు చేసి లోపలికి వాహనాలను వెళ్ళనీయకపోవడంతో చేసేదేమీ లేక ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలోనే పార్కింగ్ చేశారు.పోలేపల్లి గ్రామానికి చెందిన పలువురి వాహనాలు ఇతర గ్రామాల కు వెళ్లి తిరిగి వస్తుండగా పోలీసులు గ్రామంలోకి వెళ్ళనీయకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. రథోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముచ్చటి వెంకటేష్, మేనేజర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

**రద్దీగా మారిన మిఠాయి దుకాణాలు**

జాతరకు వచ్చిన భక్తులు మిఠాయి దుకాణాల వద్ద కనిపించడంతో సందడిగా మారి రద్దీ కొనసాగింది. మరోవైపు రంగులరాట్నం వద్ద భక్తులు సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరలో పోలీసుల్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



**కిక్కిరిసిన ప్రత్యేక ఆర్టీసీ బస్సులు**

జాతరకు వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపడంతో కిక్కిరిసిపోయాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆర్టీసీ బస్సు సౌకర్యం మహిళలు సద్వినియోగం చేసుకున్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ గా నీరజబాల్ రెడ్డి

సాయిపూర్ కే......చైర్మెన్ పీఠం....?



**తాండూరు ఫిబ్రవరి 14(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం వెలువడిన ఫలితాల్లో సాయిపూర్ కు చెందిన నీరజ బాల్ రెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీలో నీరజబాల్ రెడ్డి దంపతులు క్రియాశీలక పాత్ర పోషిస్తూ తలపెట్టిన కార్యక్రమాల్లో విజయ తీరాల వైపు నడిపించే రాజకీయ అనుభవాజ్ఞులుగా గుర్తింపు పొందారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విజయానికి అహర్నిశలు కృషిచేసి గెలుపుకు కారణమయ్యారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విజయానికి నిరజబాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పాదరక్షలు సైతం వదిలేసి ప్రచారం నిర్వహించి విజయతీరాల వైపు తీసుకెళ్లారు.నీరజ బాల్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ ఓటమి ఎరుగని నాయకురాలుగా గుర్తింపుతో పాటు ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో సాయిపూర్ నుండి పోటీ చేసి మూడోసారి గెలుపొంది విక్టరీ సాధించారు. దీంతో ప్రత్యర్థుల గుండెల్లో పరుగులు పెట్టించారు. చిరకాల స్వప్నమైన మున్సిపల్ చైర్ పర్సన్ త్వరలోనే తన సొంతం అయ్యేందుకు కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నానట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నెల 16న మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి ఇప్పటినుండే చర్చలు కొనసాగుతున్నాయి.తాండూరు మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీ జన రల్ రిజర్వ్ కావడంతో చైర్పర్సన్ గా నిరజ బాల్ రెడ్డి కి అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తుంది గతంలో నీరజ బాల్ రెడ్డి రెండు మార్లు కౌన్సిలర్ గా పనిచేశారు.మూడవసారి గెలిచి విక్టరీ సాధించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దల నిర్ణయమే ప్రధాన అంశంగా మారింది.

## రవీంద్ర భారతిలో విద్యార్థుల ప్రతిభ

**జిల్లేడు చౌదరిగూడా (జనంసాక్షి):** అబకాస్ లో గ్లోబల్ లెవెల్ కాంపిటీషన్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచారు హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కాంపిటీషన్లో జిల్లేడు చౌదరి గూడ అభ్యాస్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి చేతుల మీదుగా బహుమతులు అందుకోవాడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్. తల్లిదండ్రులు పాల్గొన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులు శ్రీనిక,బి అకెమూల్య, యస్ భూమిక, ఎ నిఖిల్, కె తరుణ్, కె శాన్వి, యమ్ డి హసన్, యమ్ అజయ్, జి మధూకర్, కె వేదాన్ష్, హిబాఫేజ్, మోక్షిత్ తేజ, కె హర్షత, యస్ విఘ్నేష్, పి సంజన, కె ఆరాధ్య, జి జశ్వన్త్ రుఖయ్యా బేగం, జి శాన్వీక, యు సాత్విక్ సాగర్, ఎ జశ్వంత్, జి మనీష్, హుమన్, ఇ మహేష్.




## శంషాబాద్‌లో వ్యక్తి గల్లంతు కేసు నమోదు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి14 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని బహదుర్గూడ గ్రామానికి చెందిన సిద్ధులు (36) అనే వ్యక్తి గల్లంతైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు శంషాబాద్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం సిద్ధులు తల్లి జిట్టే శారద (50) ఫిర్యాదు మేరకు సిద్ధులు తరచూ మద్యం సేవించి భార్య మంగతో గొడవపడేవాడని, దీంతో ఆమె గత సంవత్సరం నుంచి ఇబ్రహీం పట్నం మండలంలోని ఎలిమినేడు గ్రామంలో తన తల్లి వద్ద ఉంటోందని తెలిపారు.ఈ క్రమంలో 30 జనవరి ఉదయం 9 గంటలకు సిద్ధులు తన భార్యను కలిసేందుకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి నడుచుకుంటూ బయలుదేరాడు. అయితే రెండు రోజుల తర్వాత అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయ్యిందని, భార్య ఇంటికి కూడా చేరలేదని తెలిసింది. గతంలో కూడా చెప్పకుండా వెళ్లి శ్రీశైలం, తిరుపతి ప్రాంతాలకు వెళ్లి తిరిగి వచ్చేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈసారి కూడా తిరిగి వస్తాడని భావించినా ఇప్పటివరకు ఆచూకీ లభించలేదు. సిద్ధులు ఎత్తు సుమారు 5.5 అడుగులు, చామనచాయ వర్ణం కలిగి ఉండి, గోధుమ రంగు చొక్కా, నల్ల ప్యాంటు ధరించి వెళ్లినట్లు తెలిపారు. తెలుగు మాట్లాడగలడని పేర్కొన్నారు. ఎవరైనా సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్( జనంసాక్షి): గుర్తు తెలియని 20 నుండి 25 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వ్యక్తి మరణించాడు. జిఆర్పి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లాలాగూడ, మౌలాలి రైల్వే స్టేషన్ల మధ్య గల రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న చిన్న మురుగునీటి కాలువలో గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి పడి ఉన్నాడని అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. యువకుడు 20 నుం చి 25 సంవత్సరాల వయసుగల చామన ఛాయ రంగు కలిగియుండి తెలుపు రంగు పై బూడిద రంగు చెక్స్ షర్ట్, మెరూన్ కలర్ ట్రాక్ ప్యాంట్ ధరించాడు. మృతుడు మద్యం మత్తులో గానీ లేదా గుర్తుతెలియని అనారోగ్య కారణాల వల్ల గాని ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించి ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ డిప్యూటీ ఎస్ ఎస్ సమాచా రం మేరకు కేసు నమోదు చేశారు. మృతుడిని గుర్తుపట్టిన వారు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ 8712658581 నెంబర్ కు లేదా దర్యాప్తు అధికారికి 9666280808 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.